క్లుప్తంగా

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న తహసీల్దార్ అనంతరాజు

చింతకాని: మండలపరిషత్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మంగళవారం రూ.40 వేల కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. తహసీల్దార్ అందజేసిన నగదుతో స్వామివారికి వెండి కిరీటం తయారు చేయిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. అర్చకుడు ఫణిహారం గోపీ కృష్ణమాచార్యులు, మడుపల్లి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, బస్వయ్య ఉన్నారు.

యూనిఫాం పంపిణీ



యూనిఫాంతో విద్యార్థులు

మధిర: మండలంలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ వేమిరెడ్డి నాగలక్ష్మి యూనిఫాం పంపిణీ చేశారు. హెచ్‌ఎం నరసింహారావు, సిబ్బంది ఉన్నారు.

నోట్ పుస్తకాలు..



నోట్ పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం పద్మ

కారేపల్లి: మండల పరిధిలోని విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఖమ్మం నగరానికి చెందిన పెనుగొండ వరప్రసాద్ మనవరాలు యశ్న పుట్టిన రోజు సందర్భంగా ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం అజ్మీర పద్మ, ఉపాధ్యాయులు బి.బాసు, శ్రీనివాసరెడ్డి, రమాకుమారి, కమల, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా అద్దంకి బాలరాజు, ప్రెసిడెంట్‌గా మోదుగ జోజి, వైస్ ప్రెసిడెంట్‌గా కొత్తపల్లి జగదీష్, కోశాధికారిగా గుడేటి మోహన్‌రావు, కార్యదర్శిగా ఇనపనూరి కమలాకర్‌లను ఎన్నికయ్యారు.

టీబీపై అవగాహన



మాట్లాడుతున్న వైద్యాధికారిణి అరుణాదేవి

ముదిగొండ: ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వల్లభి, ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు మంగళవారం చిన్నపిల్లల్లో వచ్చే టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ అరుణాదేవి మాట్లాడుతూ... 14 సంవత్సరాలలోపు టీబీ లక్షణాలున్న ప్రతీ ఒక్కరిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వెంకట్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

బోనకల్: ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ రమాదేవి అన్నారు. మండలకేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగేలా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఎంఈఓ దామాల పుల్లయ్య, ఏపీఎం సురేంద్ర బాబు, మహిళా సమాఖ్య సభ్యులు ఉన్నారు.

రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలి

మధిర: రైతులందరికీ రైతుభరోసా నిధులు జమ చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు శివరాజు సుమంత్, గడ్డం శ్రీహరి చౌదరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న రైతు భరోసా నిధుల విషయంలో నిధులు పూర్తిస్థాయిలో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కొన్ని గ్రామాల్లో పంటలు పండే భూములకు కూడా రైతుభరోసా నిధులు జమ చేయలేదని ఆరోపించారు. నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్, కృష్ణారావు, పాపట్ల రమేష్, నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

ఏ వీధి చూసినా.. చెత్తే!

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం
- కంపుకొడుతున్న వీధులు
- జ్వరాలబారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ప్రయాణికులు కూర్చునే ప్రాంతంలో చెత్తాచెదారం





చెత్త పేరుకుపోయి అధ్వానంగా మారిన డ్రెయినేజీలు

కారేపల్లి: కారేపల్లిలో పారిశుద్ధ్యం పడకేసింది. ఏ వీధి చూసిన చెత్తాచెదారమే. కనీసం డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేవారే కరువయ్యారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టక వీధులన్నీ కంపుకొడుతున్నాయి. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో దుకాణాదారులు చెత్తాచెదారాన్ని రోడ్డు పైన్నే పారవేయటం, వాటిని పంచాయతీ వర్కర్లు తొలగించకపోవటంతో కుప్పలు కుప్పలుగా చెత్త దర్శనమిస్తోంది. బస్సులు, ఆటోలో కోసం నిరీక్షించాల్సిన బస్టాండ్ సెంటర్‌లో చెత్తాచెదారం ఉండటంతో ప్రయాణికులు ముక్కులు మూసుకొని నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. కొమరంభీం సర్కిల్ నుంచి బస్టాండ్ సెంటర్, హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సినిమాహాల్, అంబేడ్కర్ సెంటర్ల మీదుగా మండల పరిషత్ కార్యాలయాల వరకు మెయిన్ రోడ్డు నాలుగు లైన్ల రహదారి, మధ్యలో డివైడర్ ఉండగా వీటి మెయింటెన్స్ లేక చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి హైస్కూల్, బస్టాండ్ సెంటర్ వరకు ఉన్న ఇరువైపులా డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవటంతో పాటు, డ్రెయినేజీల్లో తాగిపడేసిన మద్యం బాటిళ్లు, గ్లాసులు, వాటర్ బాటిళ్లతో నిండిపోవటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పాటు, కారేపల్లి రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి రైల్వేస్టేషన్ రోడ్డు వరకు డ్రెయినేజీలు చెత్తతో పూడుకపోవటంతో ఇంట్లో వాడుకున్న మురుగునీరు పోయే పరిస్థితి లేదు. మసీదు రోడ్డు, బొడ్రాయి, లాడీస్, సంత, స్టేషన్ రోడ్డు బజార్లు చెత్తాచెదారంతో నిండిపోయాయి.

అసలే.. వ్యాధుల సీజన్..

అసలే వానకాల సీజన్ రావటంతో వీధులన్నీ దుర్గంధం వెదజల్లటంతో పాటు, దోమలు వృద్ధి చెంది రాత్రి వేళలో ప్రజలు దోమల రొదకు నిద్రపోలేని పరిస్థితి ఉంది. దీంతో ప్రజలు ఇప్పటికే జ్వరాల బారిన పడి ఆస్పత్రుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, లేదంటే వర్షాకాలంలో అనారోగ్యాలపాలు కావాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెత్తాచెదారం తొలగించాలి..



డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలి. డ్రెయినేజీలు పూడుకపోవటంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీనికి తోడు దోమలు వృద్ధి చెంది రాత్రి వేళల్లో దోమల రొదతో నిద్రలేని పరిస్థితులు నెలకొన్నాయి. అసలే వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని పారిశుద్ధ్య పనులు త్వరితగతిన చేపట్టి ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉంది. లేదంటే ప్రజలు రోగాలబారిన పడి ఆస్పత్రుల పాలవుతారు.

– ఎం.పూర్ణచందర్‌రావు, కారేపల్లి

సంక్షిప్తంగా..

'రైతుభరోసా'ను బకాయికి జమ చేసుకోవద్దు

కారేపల్లి: రైతుభరోసా డబ్బులను పాత బకాయిల కింద జమ చేసుకోవద్దని సీపీఎం ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్‌బీఐ మేనేజర్ కల్యాణికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతు భరోసాను జమ చేసుకోవటంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అధిక వడ్డీలకు అప్పులు చేసి ఆర్థికంగా కుటుంబం నష్టపోవాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. నరేంద్ర, తలారి దేవప్రకాశ్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, భద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, సైదులు, సీతారాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎర్రుపాలెం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ బి.సురేందర్, తహసీల్దార్ ఎం.ఉషాశారదలు వైద్య, పంచాయతీ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు.0–5 ఏళ్ల వయస్సు గల పిల్లలను గుర్తించి డయేరియా బారినపడిన పడకుండా వారికి ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు అందించాలన్నారు. మిగతా వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా ఈగలు, దోమలు, రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు, ఐసీడీఎస్ ఏసీడీపీవో కృష్ణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

జెండా పండుగను ఘనంగా నిర్వహించాలి

చింతకాని: జూలై 7న మండలంలోని ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కందకట్ల విజయ్ కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్, మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు కట్టా వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

దుస్తులు, బ్యాగులు వితరణ

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాల ముగ్గురు పేద విద్యార్థులకు ఆశ్రీ సొసైటీ నిర్వాహకులు పూర్ణిరెడ్డి సామగ్రిని వితరణగా అందజేశారు. ఈ మేరకు ఆయన అందజేసిన దుస్తులు, పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ సామగ్రిని పాఠశాల ఉపాధ్యాయుడు కంభపాటి వెంకటేష్ మంగళవారం విద్యార్థులకు అందజేశారు.

బీజేపీ పాలనలోనే అభివృద్ధి

వైరా: బీజేపీ పాలనలో దేశం గణనీయంగా అభివృద్ధి సాధించిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవకి వాసుదేవరావు అన్నారు. బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనపై మంగళవారం వైరాలో బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొండపు సాయి చౌదరి, మనుబోలు వెంకటకృష్ణ, నరుకుల వెంకటేశ్వరరావు, దుద్దుకూరి కార్తీక్, చింతనిప్పు రామారావు, నరేంద్ర చౌదరి, వెంకటేష్‌యాదవ్, అనిల్‌కుమార్, సత్యనారాయణ, కృష్ణారావు, ఉదయ్‌కిరణ్ ఉన్నారు.

మారిన సబ్‌స్టేషన్లు, అధికారుల నంబర్లు

ముదిగొండ: మారిన మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లు, అధికారుల ఫోన్ నంబర్లు దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఈ బి.రామకృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ముదిగొండ ఏడీఈ నంబర్ 8712483672, ఏఈ 8712483665, పమ్మి ఏఈ 8712483671, సబ్ స్టేషన్ల నంబర్లు.. ముదిగొండ 8712483722, న్యూ లక్ష్మీపురం 8712483709, గోకినేపల్లి 8712483715, మాధాపురం 8712483720, వల్లభి 8712483664, బాణాపురం 8712483668, పమ్మి 871 24 83670గా కేటాయించారు.

మహిళా మార్ట్‌ను సద్వినియోగం చేసుకోండి

కారేపల్లి: ఖమ్మంలో మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్థానిక మహిళా సమాఖ్యలకు అందజేయాలని కారేపల్లి ఇందిరా క్రాంతి పథం ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మహిళలు తయారు చేసిన కొండ చీపుర్లు, ఇస్తారాకులు, అటవీయేతర ఉత్పత్తులు తేనే, కుంకుడు కాయలు, చింతపండు, వేప నూనె, నేలవేము, శతావరి బంక, వ్యవసాయేతర ఉత్పత్తులు సర్ఫులు, సబ్బులు, అగరొత్తులు, కొవ్వొత్తులు వంటి చేతి వృత్తికి సంబంధించిన వాటిని మార్టులో అమ్ముకోవచ్చన్నారు.

అన్నదానం..

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వేంసూరురోడ్ శ్రీమెట్టాంజనేయస్వామి ఆలయం, అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయాలలో మంగళవారం ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అంకమరాజు, కాంతారావు, రవీందర్‌రెడ్డి, కొప్పుల రజిని, చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, బొంతు మాధవరావు ఉన్నారు.

ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి



ఏన్కూరు: మాట్లాడుతున్న నాగేశ్వరరావు



కల్లూరు: ఉపాధ్యాయులతో విజయ్‌కుమార్

ఏన్కూరు: ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికే టీఎస్‌యూటీఎఫ్ పనిచేసిందని సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎస్.నాగేశ్వరరావు అన్నారు. రెండు రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కాంపయినింగ్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, అందుకు అవసరమైన షెడ్యూలు విడుదల చేయాలన్నారు. సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంచంద్, ఎం.పుల్లయ్య, నాయకులు పుల్లయ్య, నరసింహారావు, శంకరరావు, విజయశ్రీ, చంద్ర ప్రకాశ్, నాగేశ్వరరావు, శ్రీదేవి, రమణమ్మ, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టాలి

కల్లూరు: రాష్ట్రంలో 12 జిల్లాలో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశ పెట్టిన ప్రభుత్వం జిల్లాలోనూ ప్రవేశపెట్టి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడశాని విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సోమ్లా నాయక్, వేముల శ్రీనివాస్, గుర్రాల సుధీర్, మహాలక్ష్మి, నాగపద్మ, జ్యోతి, అప్పారావు, చావా నవీన్, టంగుటూరి రాంబాబు, నాగరాజు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు రూ.3.86 కోట్లు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని 24 స్వయం సహాయక సంఘాలకు రూ.3.86 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరైనట్లు సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కోంద్రు నర్సింహా తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. 22 వీధి వ్యాపారుల సంఘాలకు గాను నాలుగు సంఘాలను గుర్తించి బ్యాంకు రుణాల కోసం అధికారులకు అందించినట్లు తెలిపారు. ప్రజలకు తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. మిగిలిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్వయం సహయక సంఘాలను ఆదేశించారు. మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రసాద్, నరేష్, రిసోర్స్ పర్సన్స్ ఉన్నారు.

'విజయ' విద్యార్థులకు పతకాలు



పతకాలు అందజేస్తున్న అధికారులు

కొణిజర్ల: మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన షార్ట్‌ఫిల్మ్, వ్యాసరచన పోటీల్లో మండలంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నార్కోటిక్ విభాగం ఏసీపీ సీహెచ్.శ్రీధర్, సీఐ విజయ్ రామ్‌కుమార్ సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. షార్ట్‌ఫిల్మ్ పోటీల్లో సంతోష్, తేజస్, నేహగ్రూప్‌నకు, వ్యాసరచన పోటీల్లో గాయత్రి ప్రథమ బహుమతి సాధించారన్నారు. వైస్ చైర్మన్ పి.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ వి.చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆయేషా తరుణమ్, డీన్ డి.శ్రీనివాసరావు, ఏఓ ఫరీద్‌బాబా ఉన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

ఎర్రుపాలెం: కార్పొరేట్ ప్రయోజనాలకు అమలు చేస్తున్న లేబర్‌కోడ్లను రద్దు చేయాలని కోరుతూ వచ్చే నెల 9వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని పీహెచ్‌సీలో ఆశా వర్కర్లతో, ఎంపీడీవో కార్యాలయంలో మల్టీపర్పస్ వర్కర్లతో కలిసి వైద్యాధికారి ప్రశాంత్, ఎంపీడీవో సురేందర్, ఎంపీవో శ్రీలక్ష్మిలకు వినతిపత్రాలను అందజేశారు. నాయకులు సగ్గుర్తి సంజీవరావు, ఆశావర్కర్ల యూనియన్ కార్యదర్శి నంద్రు సుధారాణి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంతాల నాగేశ్వరరావు, తదితరులున్నారు.

తల్లాడ: కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు అన్నారు. తల్లాడలోని దొడ్డా కృష్ణయ్య భవనంలో సీఐటీయు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. జులై 9న నిర్వహించే సమ్మెను విజయవంతంచేయాలన్నారు. మస్తాన్, రామలింగేశ్వరరావు, కృష్ణ, చెర లింగయ్య, నాగరాజు, శ్రీ హరి, యాకోబు, ఎల్లారావు, నరసింహారావు, శ్రీనివాసరావు, హనుమంతురావు, కృష్ణ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరారూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో మంగళవారం రైతుభరోసా పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం సిరిపురం గ్రామ ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మచ్చా వెంకటేశ్వర్లు, మట్టూరి కృష్ణారావు, పమ్మి అశోక్ ఉన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని అవలంబించాలి



మాట్లాడుతున్న ఏడీఏ విజయ్‌చంద్ర

మధిర: సేంద్రియ వ్యవసాయం చేయడంతో భూమి జీవశక్తి పెరుగుతుందని, నీటి విలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఏడీఏ ఎస్.విజయ్‌చంద్ర అన్నారు. మండలంలోని మల్లవరం రైతువేదికలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని, పంటలకు మంచి గిరాకీ ఉంటుందన్నారు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు వర్మీ కంపోస్ట్, గోమూత్రం, పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం ఆధారిత శీఘ్ర కారకాలు వాడాలని సూచించారు. ఏవో సాయి దీక్షిత్ మాట్లాడుతూ కూరగాయల పంటలను పండించే రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రఘు, వేణు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని అరికడదాం..



వైరా: మాట్లాడుతున్న ఏసీపీ రహమాన్



సత్తుపల్లిటౌన్: బహుమతి అందజేస్తున్న ఏసీపీ రఘు

వైరా: మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడానికి అందరం సమిష్టిగా కృషిచేయాలని వైరా ఏసీపీ ఎం ఏ.రహమాన్ అన్నారు. మంగళవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎల్.నవీన జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్సై రామారావు, నార్కోటిక్స్ సిబ్బంది బండి ఈశ్వర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని రెడ్డిగూడెం క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణలో యువత పాత్ర అనే అశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు వైరా ఏసీపీ రెహమాన్ బహుమతులందజేశారు. ఎస్సై వెంకటకృష్ణ, ప్రిన్సిపాల్ థామస్, కోపెల్లి అప్పారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: గంజాయి, డ్రగ్స్‌ను సమాజం నుంచి తరిమి వేయాలని సత్తుపల్లి ఏసీపీ అనిశెట్టి రఘు అన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం యాంటీడ్రగ్స్‌పై అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఎస్సై రఘు, అధ్యాపకులు ఉన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం –అనర్థాలపై సీఐ డి.మధు, ఎస్సై ఆర్.రమేష్ అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రవికుమార్, సిబ్బంది ఉన్నారు.

పెనుబల్లి : వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

దాడులను ఖండించాలి



సత్తుపల్లిటౌన్: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



వైరాలో..

వైరా: విశ్వగురువు మనమే అని ప్రకటించిన ప్రధాని మోదీ ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు అమెరికా దాడులను నిరసిస్తూ సీపీఎం పట్టణ, కొణిజర్ల మండల కమిటీల ఆధ్వర్యంలో వైరాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. సోమయ్య, ఎర్రా శ్రీనివాసరావు, మేరగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, కుటుంబ రావు, మచ్చా మణి, కొప్పుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: ఇరాన్‌పై అమెరిక దాడిని ఖండిస్తూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, సీపీఎం, సీపీఐ నాయకులు సత్తుపల్లి పాతసెంటర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, రామకృష్ణ, శరత్, నాగిరెడ్డి, భాస్కర్, ఉన్నారు.

తల్లాడ: ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండించాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం మండలకేంద్రంలో నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, చలమాల విఠల్‌రావు, రామలింగేశ్వర్‌రావు, కొలికపోగు సర్వేశ్వర్‌రావు ఉన్నారు.

రైతుభరోసా సంబురం

రైతుభరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతువేదికల్లో సీఎం రేవంత్ రెడ్డి కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లిలో పాలాభిషేకం..



కొణిజర్ల: కొండవనమాలలో..



ఎర్రుపాలెంలో..



బోనకల్‌లో..



తల్లాడ: కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న అధికారులు, రైతులు



పెనుబల్లిలో..



చింతకానిలో..